

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025



# వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యేగా మిగిలిపోయిన జగన్



*** నోరుంది కదాని ఇష్టారీతిన మాట్లాడితే మేమూ అనగలం... జగన్ కోడి కత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ అని**

*** వై నాట్ 175 అంటే 11 సీట్లు వచ్చేసరికి మతిస్థిమితం కోల్పోయారు**

*** వైసీపీ తాడూ బొంగరం లేని పార్టీ**

*** ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చేది. పవన్ కళ్యాణ్ ఇచ్చేది కాదు**

*** జర్మనీ విధానాన్నే పవన్ కళ్యాణ్ విడమర్చి చెప్పారు**

*** పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్ కి లేదు**

*** యువతను నిలువునా మోసం చేసి 44 లక్షల ఉద్యోగాలిచ్చామని కథలు చెబుతున్నాడు**

*** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకుండా పోయింది**

*** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 100 శాతం నిలబెట్టుకుంటుంది**

*** అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

శతఘ్ని న్యూస్: జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. వై నాట్ 175 కాస్త 11కి పడిపోయి ఆ అక్కసుతో మతిస్థిమితం కోల్పోయారన్నారు. 'ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. మేమూ అనగలం... జగన్ కోడి కత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ అని. ప్రజా జీవితంలో ఉండి – ఒక్క రూపాయి కూడా సాటివారికి ఖర్చు చేయని జగన్ కు శ్రీ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడే అర్హత లేదు. అధికారంలో ఉండగా వర్క్ ఫ్రం హోం ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్ ఇప్పుడు వర్క్ ఫ్రం బెంగళూరు శాసన సభ్యుడయ్యారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడాలి కదా?' అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తుందని.. మీలా బటన్లు నొక్కామని మోసం చేయదని అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన పార్టీ శాసన సభ్యులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదా కావాలి అని డిమాండ్ చేయడం ఎంత హాస్యాస్పదమో గౌరవ సభాపతి గారు ప్రజలందరికీ అర్థం అయ్యే విధంగా తెలియపర్చారు. అయితే జగన్ నోరుంది కదా అని కనీసం ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై జగన్ చేసిన వ్యాఖ్యలు అందర్నీ బాధించాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజలు ఏం తీర్పు ఇచ్చారో అదే విషయాన్ని చెప్పారు. మీకు ప్రతిపక్ష హోదా రాదు. అది డిమాండ్ చేసే స్థాయిలో లేరు. మన స్థానం ఏంటో అంతిమంగా నిర్ణయించేది ప్రజలే. ప్రతిపక్ష హోదాను మీరు డిమాండ్ చేయలేరు. ఐదేళ్లు దాని గురించి మర్చిపోండి. శాసన సభకు వచ్చి చర్చల్లో పాల్గొని మీకు ఓట్లు వేసిన ప్రజల సమస్యల మీద మాట్లాడమని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. వైసీపీకి 39 శాతం ఓట్ షేర్ వచ్చిందన్న ప్రస్తావన వచ్చినప్పుడు ఆ సంస్కృతి దేశంలో లేదు. జర్మనీ లాంటి దేశంలో అవకాశం ఉంటుంది కాబట్టి అది కోరుకుంటే జర్మనీకి వెళ్లి పోటీ చేయమని తెలియచెప్పారు. వైసీపీ ఒక తాడూ బొంగరం లేని పార్టీ. ఒక సభ ఏర్పాటు చేసి తనకు తానుగా ఆ పార్టీకి జీవిత కాల అధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. కేంద్ర ఎన్నికల సంఘం దాన్ని ఖండించింది. చురకలు కూడా వేసింది. జగన్ కనీసం ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి. రూల్స్ పాటించని వ్యక్తి. తన పార్టీకి అధ్యక్షుడు ఎవరో తేల్చుకోలేని పరిస్థితుల్లో జగన్ శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై చేస్తున్న వ్యాఖ్యలు విచిత్రంగా అనిపిస్తున్నాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ప్రభుత్వంలో ఒకలా ప్రవర్తించే వ్యక్తి కాదు. జగన్ రెడ్డి పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుంటే వారి కుటుంబాలను ఆదుకునేందుకు స్వయంగా రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా సభలు నిర్వహించి ఒక్కో కుటుంబానికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. చివరికి నీ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రాంతానికి చెందిన 24మంది రైతులకు కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారు అండగా నిలిచారు.

* కూటమి ప్రభుత్వం మీలా బటన్ నొక్కేశామని మోసం చేయడం లేదు

యువత జీవితాలు నాశనం చేసిన జగన్ 44 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నాడు. వాలంటీర్లను వారి సమయం పొడిగించకుండా నిండా ముంచాడు. మార్చిలో జీవో గడువు ముగిస్తే దాన్ని పొడిగించలేదు. ఇప్పుడు వారి సంఖ్య కలిపి 44 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నాడు. అందుకే నిన్నటి రోజున యువత అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 70 శాతం ఓటు షేర్ ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలబడ్డారు. జగన్ ఒక ఆర్థిక విధ్వంసం సృష్టించిన వ్యక్తి. స్వలాభం కోసం సొంత ఆస్తుల కోసం తండ్రి గారు ఉన్నప్పుడు కూడా అలాగే చేశాడు. సూపర్ సిక్స్ గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా? సూపర్ సిక్స్ వాగ్దానానికి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేశారు. పత్రికల్లో వార్తలు రాయించి ప్రజల్లో అలజడి సృష్టించే ప్రయత్నం చేశారు. 94 లక్షల 32 వేల మందికి ఈ రోజు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం. మీలా మోసం చేయలేదు. బటన్ నొక్కేశామని మోసం చేయలేదు.

* ధాన్యం బకాయిలు పెట్టి రైతుల్ని దగా చేసి పోయారు

విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి. చెప్పే మాటకు కట్టుబడి ఉండాలి. 11కు పడిపోయిన మీరు బురదజల్లే కార్యక్రమం మొదలు పెట్టారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను మోసం చేశారు. ప్రభుత్వం మీద నమ్మకంతో ధాన్యం అమ్మితే రూ. 1674 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఇది మోసం కాదా? అదే రైతులకు శ్రీ చంద్రబాబు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు భరోసా ఇచ్చి గత ప్రభుత్వం చేసిన బకాయిలు తీర్చాం. ధాన్యం కొనుగోళ్ల విషయంలో భారత దేశంలో ఎక్కడా జరగని విధంగా కార్యక్రమం చేసి రైతాంగాన్ని ఆదుకున్నాం. 33 లక్షల 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఖరీఫ్ లో కొనుగోలు చేశాం. నిన్న సాయంత్రం వరకు రూ. 7,770 కోట్ల విలువ చేసే ధాన్యం కొన్నాం. 94.6 శాతం రైతులకు 24 గంటల్లోనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేశాం. వైసీపీ ప్రభుత్వం ఎప్పుడైనా ఇలా పని చేసిందా? ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత విస్మరించి శాసన సభకు కూడా రాకుండా ఏం సందేశం ఇస్తున్నారు.

* శాశ్వత ముఖ్యమంత్రిగా ఊహించుకుని రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు

ప్రజా సమస్యలపై మాట్లాడాలి అంటే శాసన సభకు వచ్చి మాట్లాడాలి. ఆర్థిక ఇబ్బందుల్లో కూడా కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్తుంటే ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. ఒక సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్లోనే రూ.41 వేల కోట్ల అప్పులు చేశారు. ఆర్థిక వ్యవస్థని ఏ విధంగా ఇబ్బందిపెట్టారో ప్రజలంతా చూస్తున్నారు. సూపర్ సిక్స్ లో మేమిచ్చిన హామీలు నూటికి నూరు శాతం నిలబెట్టుకుంటాం. ప్రభుత్వం నుంచి అందించాల్సిన భరోసా విషయంలో పొరపాటు చేయం. ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి గారు చెప్పినట్టు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులను కచ్చితంగా ఆదుకుంటాం. తల్లికి వందనం కార్యక్రమం కింద కుటుంబంలో ఎంత మంది బిడ్డలు ఉంటే అందరికీ రూ. 15 వేల చొప్పున ఇస్తాం. దానికి బడ్జెట్ కేటాయింపులు కూడా చేశాం. రోడ్లు వేయండి మహా ప్రభో అని ప్రజలు బతిమలాడితే మీ హయాంలో గుంతలు కూడా పూడ్చలేదు. శాశ్వతంగా ముఖ్యమంత్రి అని తనను తాను ఊహించుకొని రుషికొండ ప్యాలెస్ కి మాత్రం రూ.500 కోట్లు ఖర్చు చేశారు. సముద్ర తీరాన అద్భుతమైన ప్యాలెస్ తయారు చేసుకున్న భ్రమలో చేసిన కార్యక్రమం పర్యాటక రంగానికి నష్టం కలిగించింది. పరిపాలన చేతకాక దద్దమ్మల్లా కూర్చుని రాష్ట్రానికి మీరు చేసిన నష్టం పూడ్చడానికి సమయం పడుతుంది. అర్థం కాని పరిస్థితుల్లో కూడా కష్టకాలంలో ప్రజలను ఆదుకునే విధంగా ముందుకు తీసుకువెళ్తున్నాం" అన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ శాసన సభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ, శ్రీమతి లోకం నాగ మాధవి, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ అరవ శ్రీధర్, శ్రీ పత్సమట్ల ధర్మరాజు, శ్రీ వంశీకృష్ణ, శ్రీ సుందరపు విజయ్ కుమార్, శ్రీ నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025







## ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరు ఖరారు



శతఘ్ని న్యూస్: శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గారి పేరును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఖరారు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు గారు సేవలందిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబు గారికి సమాచారం ఇచ్చారు. నామినేషన్ కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పార్టీ కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు.

## పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని బాధితులకు భరోసా..!

శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలు స్వీకరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని బాధితులకు భరోసా కల్పించి త్వరలోనే న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, మార్కెట్ సురేష్, అనిల్, వై. రవికుమార్, రాజేష్, బత్తుల శ్రీకాంత్, వీర మహిళలు నందిని, ప్రసన్న, వరలక్ష్మి, రేణుక మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.






## బొబ్బిలిలో ఆవిర్భావ సభ పోస్టర్ల ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: బొబ్బిలి జనసేన పార్టీ కార్యాలయంలో మార్చి 14 తేదిన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లను బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జి గిరడ అప్పలస్వామి మరియు బొబ్బిలి జనసేన నాయకులు పెద్దింటి మనోజ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొబ్బిలి జనసేన నాయకులు అడబాల నాగు, పొట్నూరు జనార్ధన్, పొట్నూరు రామకృష్ణ, గండేటి శ్రీను, పైలా హరి ప్రసాద్, జమ్మూ గణేష్, వీర మహిళలు వరలక్ష్మి, రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గం జనసైనికులకి జనసేన నాయకులకి వీర మహిళలకి తెలియజేయునది ఏమనగా మార్చి 14వ తేదీన పిఠాపురంలో చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ జరుగుతుంది. కావున ఈ ఆవిర్భావ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేసి విజయవంతం చేస్తారని కోరుచున్నామని అన్నారు.

## డ్వాక్రా గ్రూపు మహిళలకు రుణాలపై అవగాహనా కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పుంగనూరు, బుధవారం పుంగనూరు మండల పరిధిలో ఉన్న గుడిసిబండ, మంగళం, భీమగానిపల్లి పంచాయితీల్లో డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలకు కూటమి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు ఇచ్చి స్థానికంగా మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు పుంగనూరు మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి, జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, ఏపీఎం కృష్ణప్ప, కూటమి నాయకులు పాముల హరి, ప్రకాష్, పవన్, యం కే చౌదరి, హరి, రామాబాబు, మణి మరియు సంఘమిత్రాలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగ సమావేశం

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి కార్యాలయంలో నూతన భవన నిర్మాణ అనుమతుల విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొరికాన రవికుమార్ అధ్యక్షతన, వైస్ చైర్మన్ జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సమక్షంలో సుడా పరిధిలోని లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ తో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టెక్నికల్ పర్సన్స్ నుండి వచ్చిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వానికి నివేదించనున్నట్లు సుడా చైర్పర్సన్ తెలిపారు. భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించి, అభివృద్ధిని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు భవన నిర్మాణ అనుమతులను సులభంగా పొందేందుకు అవసరమైన మార్పులను ప్రతిపాదిస్తామని తెలిపారు. నగర, జిల్లా స్థాయిలో సమన్వయంతో అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించిన చైర్పర్సన్, నిర్మాణ అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా పూర్తి కావడమే లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ పీఓ, ఎపిఓ, జెపిఓ మరియు సుడా అధికారుల బృందం పాల్గొని చర్చలు జరిపారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025




## ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరించిన తిరువూరు మనుబోలు శ్రీనివాసరావు

శతఘ్ని న్యూస్: తిరువూరు, ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరించిన తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, మరియు నియోజకవర్గ జనసైనికులు.. బుధవారం సాయంత్రం తిరువూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 11 ఆవిర్భావ దినోత్సవాలు పోరాటాలతో జరుపుకున్నామని, ఈనెల 14వ తేదీన పిఠాపురం లో జరగనున్న 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలును ప్రభుత్వంలో భాగస్వామ్యమైన జనసేన పార్టీ పండగలా నిర్వహించనున్నదని, ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.. ఇదే సందర్భం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగతంగా దూషిస్తూ తెలుగుదేశం పార్టీ నుంచి 50 కోట్ల రూపాయలు ముడుపులు నెల నెలా పవన్ కళ్యాణ్ తీసుకుంటున్నారని ఆరోపించిన నేపథ్యంలో దువ్వాడ మీద చర్యలు కోరుతూ తిరువూరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, గతంలో కూడా దువ్వాడ తన స్థాయిని మరచి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగారని రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావు లేదని రాజకీయపరంగా విభేదాలుంటే సిద్ధాంతపరంగా మాట్లాడటంలో తప్పులేదు కానీ ఇలా వ్యక్తిగత దూషణలకు, నిరాధార ఆరోపణలకు దిగిన దువ్వాడ శ్రీనివాస్ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు. ఈరోజు బెయిలుకు – జైలుకు మధ్య ఊగిసలాడుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం దారుణమని, ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి అధోగతి పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరులు గతంలో పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగత దూషణలు చేసి భారీ మూల్యం చెల్లించుకున్నారని, ఆనాడు పవన్ కళ్యాణ్ వాళ్లు సందర్భాల్లో జగన్మోహన్ రెడ్డిని ఆయన ప్రభుత్వాన్ని అదఃపాతాళానికి తొక్కుతానని బహిరంగంగానే ఛాలెంజ్ చేశారని, అన్నట్లుగానే 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో 11 సీట్లకే వైసిపి పరిమిత మైందని అయినా ఇంకా బుద్ధి రాలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉయ్యూరు జయప్రకాష్, పసుపులేటి రవీంద్ర, లింగినేని సుధాకర్, బత్తుల వెంకటేశ్వరరావు, కస్తూరి సీతారామస్వామి, వెల్పేట్ సత్యనారాయణ, ఉయ్యూరు మీనా కుమారి, ఉయ్యూరు శ్యామ్, వేల్పుల నాగరాజు, బండారు తరుణ్, గుంజ కృష్ణ, వీరేంద్ర, అఖిల్ రాయల తదితర జనసైనికులు పాల్గొన్నారు.




## సింగనమల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: సింగనమల, ఈనెల 14వ తేదీన పిఠాపురం వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సింగనమల మండల అధ్యక్షులు జనసేన తోట ఓబులేసు పిలుపునిచ్చారు. తోట ఓబులేసు మాట్లాడుతూ మన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఎంతో ఘనంగా నిర్వహించనున్నారు. హాజరు కావాలనుకున్న ప్రతి ఒక్కరికి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ టి వరుణ్ వాహన సదుపాయం కల్పిస్తామన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని తోట ఓబులేసు తెలుయజేశారు. జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయే సభగా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



## ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుంది: ఎస్ కోట జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: ఎస్ కోట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ నాయకులు వి.సత్యనారాయణ, వి.సన్యాసి నాయుడు ఆధ్వర్యములో మండల పార్టీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. మార్చి14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకలలో పాల్గొని, విజయవంతం చేయాలని జనసైనికులకు, వీరమహిళలకు, మెగా అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## సర్వేపల్లిలో పేద గిరిజనుల భూములు మింగేసిన వైసిపి నాయకులు

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు బద్వేల్ చేన్న కిష్టయ్యతో కలిసి గిరిజనులకి జరిగిన అన్యాయం మీద మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామాన్ని శాసించిన దోచుకున్న వైసిపి పందికొక్కులు లింగం గుంట పేద గిరిజనుల యొక్క భూములను సైతం వదలకుండా వాళ్లకి పట్టాలు ఇప్పిస్తామని నమ్మిచి వాళ్ళ పేరుతో పట్టాలు ఇప్పించి సర్వే నెంబర్ 24 20/1 నుండి 7 వరకు 6.21.సెంట్ భూమిని
గుండుబోయిన కనకమ్మ వ్/ఒ వెంకటరమణయ్య.
గుండుబోయిన ఆదిశేషయ్య స్/ఒ పోలయ్య.
గుండుబోయిన లక్ష్మయ్య స్/ఒ శేషయ్య.
పోలుగేటి వెంకటయ్య స్/ఒ వెంకయ్య.
మానీకల చెల్లయ్య స్/ఒ రామయ్య.
గుండుబోయిన చెన్నయ్య స్/ఒ చిన్నయ్య.
గార్లపాటి వజ్రమ్మ వ్/ఒ శ్రీనయ్య.
ఈ ఏడుగురి దగ్గర ఉన్న పట్టాలను సర్వేపల్లిలోని ఆరు గుంట ప్రభాకర్ రెడ్డి అనే బుల్లి రెడ్డి ఇంటికి పిలిపించుకొని వాళ్ళ దగ్గర పట్టాలను తీసుకొని వాళ్ల చేత సంతకాలు వేలిముద్రలు వేయించుకొని ఈ భూములను విశ్వసముద్ర వాళ్ళకి ముట్టజెప్పి వాళ్ళ దగ్గర నుంచి వచ్చినటువంటి కోట్ల రూపాయలని వీళ్లు అధికారం ఉంది కదా అని మింగేసింది వాస్తవం కాదా...? ఆనాటి వైసిపి శాసనసభ్యుడు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అండదండలు చూసుకుని ఈ సర్వేపల్లి గ్రామాన్ని శాసించిన బుల్లి రెడ్డి చిట్టి రెడ్డి గిరిజనులని మోసం చేశారు. ఫోర్జరీ సంతకాలు పెట్టించడంలో సిద్ధహస్తుడు కాకణి అయితే పేద గిరిజనులని రాత్రి 8 గంటలకి ఇంటికి పిలిపించుకొని నేరుగా సంతకాలు పెట్టించుకుని వాళ్ల పట్టా భూములని వాళ్లకు రావాల్సిన డబ్బుని లాక్కున్న వైనం ఈ సర్వేపల్లి వైసిపి నాయకులది. తప్పుచేసి కూడా నేడు ప్రగల్భాలు పలుకుతూ ఎంక్వయిరీ చేయమంటున్నారంటే మీరు ఎంత గుండెలు తీసిన బంటులో అర్థమవుతుంది త్వరలోనే మీరు చేసిన అవినీతి అక్రమాలకు సర్వేపల్లి కూటమి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ద్వారా మిమ్మల్ని ఊచలు లెక్కపెట్టిచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఒప్పుకునే ప్రసక్తే లేదు గిరిజనులకి న్యాయం జరిగేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని మీడియా పూర్వకంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, తెలుగుదేశం పార్టీ నాయకులు బద్వేలు చేన్న కిష్టయ్య, కుంకాల సుమన్, సమాధి గోవిందు, చిట్టిబోయిన సాయి, డి.రాము, చెంగయ్య, చిరంజీవి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025






SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025






## ఛలో పిఠాపురం పోస్టర్ల ఆవిష్కరణ..!

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, కురుపాం నియోజకవర్గం, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కద్రక మల్లేశ్వరరావు, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చిన జనసేన పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మల నిబ్రం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి జాని కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ నేత డా.వంపూరు గంగులయ్య అధ్యక్షతన ముఖ్యనాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని కోరారు. పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు నియోజకవర్గంలోని, అన్ని మండలాల నాయకులు , సభకు తరలి వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీరమహిళలు అందరూ, క్రమశిక్షణతో కలిసికట్టుగా, పండుగల జరుపుకుందామని, దిశానిర్దేశం చేశారు. అనంతరం పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం: యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు రాజంపేట పట్టణ యువతతో కలిసి ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ జనసైనికులు యువత సారా రాజేష్, యెద్దల నరేష్, పవన్ రాజు, మోహన్, అరవింద్, మదు, మనోజ్, నరేంద్ర, మనోహర్, ఓబులేష్, మణికంఠ, ఖాదర్, మస్తాన్, కిరణ్, యోగి, గంగుల, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన తీగల చంద్రశేఖర రావు

**ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం- గూడూరు నియోజకవర్గం పిఓసి కె.మోహన్**

శతఘ్ని న్యూస్: గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని కోరారు. పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జనసైనికులు సభకు తరలి వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గూడూరు పిఓసి మోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీరమహిళలు అందరూ హాజరై కలిసికట్టుగా పండగలా జరుపుకుందామన్నారు. అనంతరం ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శులు వంశీ కృష్ణ, కుమార్, కార్యదర్శులు ఉప్పు సాయికిరణ్, పెంచలయ్య, సుమన్, ప్రవీణ్, మురళి, శివ, భరత్, గురు, తేజ, రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన పడాల అరుణ

శతఘ్ని న్యూస్: గజపతినగరం, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి అద్భుత విజయాన్ని అందించిన జనసైనికుల గౌరవార్ధం, వారికి అంకితం చేస్తూ నిర్వహిస్తున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం వేడుకను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పిఏసి సభ్యురాలు (మాజీ మంత్రివర్యులు) శ్రీమతి పడాల అరుణ పిలుపునిచ్చారు. గజపతినగరంలో పడాల అరుణ ఇంటి దగ్గర నిర్వహించిన సమావేశంలో పడాల అరుణ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే పార్టీ ఆవిర్భావ సభను కార్యకర్తల విజయోత్సవ సభగా అభివర్ణించారు. ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడు, వీరమహిళపై ఉందని అన్నారు. జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, క్రమశిక్షణతో పార్టీకి విధేయులై, పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఐక్యంగా ముందుకు సాగుదామని అన్నారు. ఆవిర్భావ సభ విజయవంతం చేయడంలో గజపతినగరం జనసేన క్యాడర్ పాత్ర కీలకమైందని గుర్తు చేశారు. సమావేశం అనంతరం పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జనసేన గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప అప్పారావు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు సారథి అప్పలరాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాపాక సాయి, ఇట్ల తిరుపతి, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు మామిడి దుర్గా ప్రసాద్, రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్టు కమిటీ డైరెక్టర్, తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, ఐటీ విభాగం కో–ఆర్డినేటర్ బోడసింగి సునీల్, నియోజకవర్గ నాయకులు మండల లక్ష్మనాయుడు, యశ్వంత్, పిట్ట బాలు, శేఖర్, కళ్యాణ్, ప్రశాంత్, అర్జున్, గౌరీ నాయుడు, మండలానికి చెందిన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జగన్ రెడ్డిపై ధ్వజమెత్తిన చింతా రేణుకారాజు



శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని నోటికొచ్చినట్టు మాట్లాడిన జగన్ రెడ్డికి మానసిక పరిస్థితి బాగోలేదు కాబట్టి గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని గుంటూరు నగర జనసేనపార్టీ ఉపాధ్యక్షుడు రేణుకా రాజు విమర్శించారు. జనసేనపార్టీకి 21సీట్లు వైసిపికి 11సీట్లకు పరిమితం చేసారు కాబట్టి పవన్ కళ్యాణ్ ని చూసి భయపడుతున్నావు అని అర్థమవుతుంది అని రేణుకా రాజు అన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అడ్డదిడ్డంగా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి దోచుకున్న డబ్బుతో అహంకారం గర్వం ఇంకా తగ్గలేదు. ఏమి పర్లేదు ప్రజలు తగ్గిస్తారు. ఎన్నికలలో ప్రచారం చేసేటప్పుడు పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పారు నిన్ను అధఃపాతాలానికి తొక్కకపోతే నాపేరు పవన్ కళ్యాణ్ కాదు అని చెప్పి నేడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అన్నారు. నీ అహంకారం నేడు నీ కన్నతల్లి, సొంత చెల్లి కూడా ఛీ కొట్టారు. అది నీ బ్రతుకు తెలుసుకో జగన్ రెడ్డి అని అన్నారు. నువ్వు చర్లపల్లి జైలుకి ఎక్కువ తీహార్ జైలుకి తక్కువ అది తెలుసుకొని పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే బాగుంటుంది లేకపోతే రాబోయే రోజుల్లో నీకు తగిన బుద్ధి చెబుతామని రేణుకా రాజు హెచ్చరించారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025



## “ఛలో పిఠాపురం” ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: కడప, వేంపల్లి, మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న “ఛలో పిఠాపురం” మరియు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సమీక్షించేందుకు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మార్గదర్శకత్వం అందించేందుకు కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ హాజరై, జనసేన నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అనంతరం సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ... “ఛలో పిఠాపురం” కార్యక్రమం పార్టీ రాజకీయ ప్రస్థానంలో కీలకమైన ఘట్టమని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం జనసేన నిరంతరం పోరాడుతుందని, పార్టీకి ప్రతి కార్యకర్త మూలస్తంభమై పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో పులివెందులలో జనసేన విజయాన్ని ఖాయంగా చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కడప జిల్లా నియోజకవర్గాల పిఓసిలు మరియు జనసైనికులు మరియు పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: వీరబల్లి మండలంలోని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ఆదేశాలతో నియోజకవర్గ జనసేన నాయకుడు గుగ్గిళ్ల నాగార్జున, వార్డు సభ్యుడు గుగ్గిళ్ల వెంకటేశ్వర వీరబల్లి మండల జనసైనికుల సమక్షంలో ఈ నెల 14న పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ లను ప్రజలలో తీసుకోబోయే విధంగా ఆటోలపై బస్టాండ్ కూడలిలో అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్, జయరామయ్య, అనిల్ కుమార్, శ్రీనివాసులు, అలీ కుమార్, వినోద్, శశాంక్, వెంకటయ్య నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.



## రాజాంలో ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొగిరి సురేష్ బాబు బుధవారం జనసేన పార్టీ ఆఫీసులో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన జరగబోయే ఆవిర్భావ దినోత్సవ సభకు నియోజకవర్గ నలుమూలల ప్రజలు కూడా ఈ ఆవిర్భావ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## నెహ్రూ నగర్ లో జనసేన ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం, 56వ డివిజన్ నెహ్రూ నగర్ లో డివిజన్ ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక, కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి చామర్తి ఆనంద్ సాగర్, నగర కార్యదర్శి కలగంటి త్రిపుర కుమార్, నగర కార్యదర్శి చుండూరి రామకృష్ణ, నగర సంయుక్త కార్యదర్శి పులిగడ్డ గోపి, గుంటూరు తూర్పు ఐటీ వింగ్ కో-ఆర్డినేటర్ నిశ్శంకర రవితేజ మరియు వార్డు కమిటీ సభ్యులు, బూతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం జనసేన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.



## నిడదవోలు రూరల్ పోలీస్ స్టేషన్లో దువ్వాడ శ్రీనివాస్ పై ఫిర్యాదు



శతఘ్ని న్యూస్: నిడదవోలు, వైసీపీ శాసనమండలి సభ్యుడు దువ్వాడ శ్రీనివాస్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై సాక్షాత్తు అసెంబ్లీ ఆవరణలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిడదవోలు రూరల్ పోలీస్ స్టేషన్లో నిడదవోలు మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండలం అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం, ఉపాధ్యక్షులు వాకా ఇంద్రగౌడ్, మేడా పూర్ణ, జనసేన నాయకులు ఎండీ అక్రమ్, ఈతకోట యోహాను, ఉప్పులూరి రామ్మోహన్రావు, కారింకి వరప్రసాద్, కస్తూరి సుబ్బారావు, వడ్డిరెడ్డి గణపతిరాజు, పెండ్యాల శ్రీను, సుధా మణికంఠ, వివిధ గ్రామాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దువ్వాడపై ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



శతఘ్ని న్యూస్: అమలాపురం, ఈ నెల జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా వైసీపీ ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్, జనసైనికులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు పిలుపుమేరకు ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం ఎంపీటీసీ తాళ్ళ లలిత, గ్రామకమిటి అధ్యక్షులు చిక్కం వెంకటకృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగులపల్లి రాజు, బిక్కిన ఏసు, ఆకేటి శీను, ఆకేటి వెంకన్న, గనిశెట్టి లలితా శ్రీనివాస్, గొల్లకోటి వెంకటేష్, పినిశెట్టి సురేష్, కోడి శివ, చిక్కం బన్ను, కోటూరి వీరాస్వామి, సలాది తాతారావు విజ్జు, నాగులపల్లి పరశురామ్, గారపాటి సత్తిరాజు సునీల్, ఆదిమూలం మహేంద్ర, జనసేననాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు పోలీస్ స్టేషన్ నందు ఎమ్మెల్సీ దువ్వాడపై కేసు..!



శతఘ్ని న్యూస్: కైకలూరు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దువ్వాడ శ్రీనివాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రాంతాలు పార్టీలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా మీడియా సమావేశంలో ఆయన వ్యాఖ్యలు మా మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు బెల్లంకొండు వెంకన్న బాబు, ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, మైగాపుల రామాంజనేయులు, సిరిపురపు రాజబాబు, నందకిషోర్, లీగల్ సెల్ ప్రతినిధి తణుకుల రవితేజ తదితరులు కంప్లైంట్ చేయడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025







## వినుత కోటాని కలిసిన టిడ్కో ఇళ్ళ వాసులు

శతఘ్ని న్యూస్: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన టిడ్కో ఇళ్లు ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయతీలో కేటాయించడం జరిగింది. వారికి ఎలాంటి సదుపాయాలు గత ప్రభుత్వంలో కల్పించలేదని, చాలా వరకు ఇళ్లు కేటాయించలేదని, దాదాపు 1800 ఇళ్లు కట్టినా కూడా కనీస వసతులు లేవని టిడ్కో ఇళ్ళ వాసులు ఈరోజు రేణిగుంటలోని పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటాని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ 7 బోర్లు ఉంటే కనీసం 2 కూడా పని చెయ్యడం లేదని, బస్ సౌకర్యం లేక స్కూల్ పిల్లలు 5 కి.మీ నడిచి వెళ్తున్నారని, వారి ప్రాంతంలో రేషన్ ఇవ్వడం లేదని, కొంత మందికి పెన్షన్ లు ఇవ్వడం లేదని, డ్రైనేజ్ కాలువలు లేవని తెలిపారు. ఈ సమస్యలను తప్పక టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్, తిరుపతి ఎమ్మెల్యే, తిరుపతి మునిసిపల్ కమిషనర్ ల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో తిరుపతి ఎమ్మెల్యేతో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునికుమార్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి నిన్ను అధఃపాతాలానికి తొక్కేసిన మగాడు పవన్ కళ్యాణ్: బొర్రా వెంకట అప్పారావు



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, జగన్మోహన్ రెడ్డి బుధవారం పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సత్తెనపల్లి జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పత్రికా ముఖంగా మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి... నువ్వు ఎవరో ఈ ప్రపంచానికి తెలిసేలోపే పవన్ కళ్యాణ్ కష్టపడి పవర్ స్టార్ గా ఎదిగాడు. నువ్వు రాజకీయంగా ఏ విధంగా అక్రమ సంపాదనతో, ఖూనీకోరు రాజకీయాలతో ఎలా పైకి వచ్చావో, నీ తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని నువ్వు చేసిన కుటిల, నీచమైన శవ రాజకీయం అందరికి తెలుసు. పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయినప్పటికీ తిరిగి ప్రజా సమస్యల మీద పోరాడి, తన కష్టార్జితాన్ని జనం కోసం ఖర్చుపెట్టి జనసేన పార్టీని జనంలోకి తీసుకెళ్లి ఆయన ఎమ్మెల్యేగా గెలిచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని 100% విజయం సాధించిన రాజకీయ దురంధరుడు. నిన్ను అధఃపాతాలానికి తొక్కుతానని మీసం మెలేసి చెప్పి మరీ నిన్ను 11 సీట్లుకి పరిమితం చేసారు. అసెంబ్లీకి రావాలంటేనే నీకు చెమటలు పట్టించేలా చేసిన పవన్ కళ్యాణ్ గురించి ఇంకా నువ్వు సైకో లాగా మతిభ్రమించి ఈ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నావు. ప్రజలు నిన్ను, నీ పిచ్చి తుగ్లక్ పరిపాలనని భరించలేక నీకు తగిన బుద్ధి చెప్పినా కానీ నీ ప్రవర్తన మార్చుకోకుండా ఒక ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తివి, నీ స్థాయిని మరిచి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి గురించి వ్యంగ్యంగా కార్పొరేటర్ కి ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అని మాట్లాడటం హేయమైన చర్య. మరి నువ్వు కోడి కత్తి కి ఎక్కువ గొడ్డలికి తక్కువ అని సభ్యసమాజమే కోడై కూసినా నీకు బుద్ధి రాలేదు నీకు రాబోయే రోజుల్లో మా జనసైనికులు, వీర మహిళలు నీకు తగిన రీతిలో బుద్ధి చెప్తారు ఖబడ్దార్" అని హెచ్చరించారు.

## రాయచోటి పట్టణంలో ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి పట్టణంలో జనసేన నాయకులు జి.రెడ్డిప్రసాద్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థిగా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఖరారు చేసి రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్న శుభ తరుణంలో హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేన పార్టీ నాయకులు మార్చి14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ ఉత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా విజయవంతం చెయ్యాలని పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, మరియు అభిమానులు అందరూ హాజరై కలిసికట్టుగా పండగ జరుపుకుందాంమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన నాయకులు ప్రదీప్, రెడ్డిప్రసాద్ నాయుడు, బులెట్ విజయ్, వెంకటేష్, శివారెడ్డి, బాషా తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## కడప జిల్లా కార్యాలయంలో "ఛలో పిఠాపురం" పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కడప, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మార్చి 14న జరగనున్న "ఛలో పిఠాపురం" కార్యక్రమానికి సంబంధించి జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో-ఆర్డినేటర్ & కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతంశెట్టి నాగేంద్ర పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 14న నిర్వహించనున్న "ఛలో పిఠాపురం" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కడప జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ వ్యవస్థాపకుడైన పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధికి, మరియు పార్టీ ఆవిర్భావ విజయోత్సవ సభకు మద్దతుగా అందరూ పాల్గొనాలని కోరారు. అలాగే, అనంతరం సుంకర శ్రీనివాస్ పులివెందుల ఎంఎల్ఏ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "జగన్ నువ్వు వెర్రి వెంగళప్పకి ఎక్కువ పిచ్చి పుల్లయ్యకి తక్కువ అని హెచ్చరించాడు" జనసేన పార్టీపై, పవన్ కళ్యాణ్ పై అసత్య ఆరోపణలు చేయడం జగన్ తగదని, మేము చూస్తూ ఊరుకోమని జగన్ ని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర, కమలాపురం నియోజకవర్గం పీఓసీ వేణుగోపాల్ రెడ్డి, నగర కార్యదర్శులు చార్లెస్, తరుణ్, వెంకటేష్, అశోక్, అనిల్ వర్మ, జి.టి. కుమార్, రాజకీయ కార్యదర్శి ఫ్రాన్సిస్, అజయ్ వర్మ, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డి స్థాయి జైలుకి ఎక్కువ బెయిల్ కి తక్కువ: ఉప్పు వెంకట రత్తయ్య



శతఘ్ని న్యూస్: గుంటూరు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చౌకబారు విమర్శలు గుప్పిస్తే సహించేది లేదని గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య అన్నారు. బుధవారం ఆయన మీడియా ముఖంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభంజనంతో ఐదు కోట్ల మంది ప్రజాభిమానం చూరుగొని సంవత్సర కాలంగా సుపరిపాలన అందిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పై నేడు జైలుకి ఎక్కువ... బెయిల్ కి తక్కువ అయిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన చౌకబారు వ్యాఖ్యలు అర్థరహితమని జనసేన పార్టీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య కొట్టిపారేశారు. గత ఐదు సంవత్సరాలలో పరిపాలన గాలికొదిలేసి మద్యం కుంభకోణాలు, ఇసుక కమీషన్లుతో రాష్ట్రాన్ని అవినీతి సర్పం దోచుకున్న జగనాసురుడు నేడు ఊకదంపుడు అబద్ధాలు చేప్తే వినే పరిస్థితులు లేవని విమర్శించారు. అధికారం పోయి,ప్రతిపక్ష హోదా కూడా లేక మరియు అసలు ఏమి చేయాలో తెలియక పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే ఇక జగన్ రెడ్డికి ఎర్రగడ్డ ఆసుపత్రిలో బెర్తు ఖాయం అని రాష్ట్ర ప్రజలంతా చర్చిస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కనీసం పోటీ తన తరపున అభ్యర్థులను నిలపలేని దద్దమ్మ జగన్ అని ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీకి రానప్పుడు జగన్మోహిన్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవి కూడా రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకోవాలని సూచించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025






## నెల్లూరులో జగన్ దిష్టిబొమ్మ దహనం చేసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా జనసేన నాయకులు బుధవారం ప్రెస్ మీట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్ వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన నాయకులు గాంధీ బొమ్మ సెంటర్ నెల్లూరు సిటీ నందు జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్ల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## దువ్వాడ శ్రీనివాస్ పై డి.ఎస్.పికి ఫిర్యాదు చేసిన డా.రవికుమార్ మిడతాన




శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పై అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ వైసీపీ శాసన మండలి సభ్యుడు దువ్వాడ శ్రీనివాస్ పై తగిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈరోజు విజయనగరం జిల్లా డి.ఎస్. పికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామునాయుడు, కుర్మారావు బెవెర, మజ్జి సత్యనారాయణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ రోజు గ్రామ ప్రజల నీటి కొరత తీర్చిన జనసైనికులు



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ మండలంలోని చినపలకలూరు గ్రామంలో ఆర్చీ బజారులో నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో వాటర్ ట్యాంకర్లు తీసుకొచ్చి ఇంటి వద్దకు నీళ్లు అందించడం జరిగింది. మా గ్రామ అభివృద్ధి మరియు సేవ చేయడమే మా లక్ష్యం, మా నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ మాకు ఆదర్శం అని మాట్లాడిన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, మండల కార్యదర్శి గణితి ధనసాయి కుమార్, గ్రామ అధ్యక్షులు తుమ్మల ఏడుకొండలు, గ్రామ జనసేన నాయకులు తుమ్మల సురేష్ కుమార్, పాలపాటి శేఖర్, ఇనిమెళ్ళ నాగభూషణం తదితర జనసైనికులు పాల్గొన్నారు.




## యుద్ధప్రాతిపధికన కాలువలు నిర్మించాలి: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, ఏడు నెలల క్రితం కాలువలు పగలకొట్టారు. దీంతో ప్రజలు ఇళ్ళ ముందు పేరుకుపోయిన మురుగుతో దుర్గందాన్ని భరించలేక పోతున్నారు మరోవైపు దోమల కాటుతో విష జ్వరాలతో అల్లాడుతున్నారు. అయినా ఒక్క అధికారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు, కమీషనర్ గారూ ప్రజలకు ఇంకెన్నాళ్ళీ నరకం అంటూ జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో లేకపోయినా ఇంకా వైసీపీ నేతల మాట విని ఇష్టానురీతిగా కాలువలు పగలగొట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అయన కమీషనర్ పులి శ్రీనివాసులుని కోరారు. బుధవారం స్థానిక శ్రీనివాసరావుతోటలో జనసేన శ్రేణులతో కలిసి అయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఏడు నెలలుగా తాము పడుతున్న బాధలను ఏకరువు పెట్టారు. భరించలేని దుర్వాసనతో, విపరీతమైన దోమలతో నరకయాతన పడుతున్నా ఒక్కరూ తమని పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో అల్లాడుతున్నామన్నారు. దుర్వాసన పోవటానికి ఐదు నిముషాలకోసారి సానిటైజర్ జల్లుకుంటున్నామన్నారు. ఇళ్ళలోకి రాకపోకలు సాగించటం పెద్ద ప్రయాసగా మారిందన్నారు. ఇక వ్యాపారాలు సైతం సరిగ్గా సాగటం లేదని, రావటానికి దారి లేకపోవడంతో పాటూ విపరీతమైన దుర్గంధం వల్ల షాప్ కి ఎవరూ రావటం లేదని బాధని వ్యక్తం చేశారు. ఒక్క పది నిముషాలు అధికారులు ఇక్కడకి వచ్చి నిలుచుంటే మేము పడే బాధలు అర్ధమవుతాయని ప్రజలు ఆక్రోశం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారుల్లో బాధ్యతా రాహిత్యం పెరిగిపోయిందని మండిపడ్డారు. ఏడు నెలలుగా ప్రజలు అల్లాడుతుంటే కనీసం పట్టించుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పదే పదే చెబుతున్న పారదర్శకత, జవాబుదారీతనం అధికారుల్లో ఎక్కడా కనపడటం లేదని విమర్శించారు. ఏఈ, డిఈ, సంభందిత అధికారులు, సచివాలయం సిబ్బంది నిద్రపోతున్నారా అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా యుద్ధప్రాధిపదికన కాలువలు నిర్మించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆళ్ళ హరి కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్, నగర కార్యదర్శి మెహబూబ్ బాషా, స్టూడియో బాలాజీ, నండూరి స్వామి, వడ్డె సుబ్బారావు, తోట సుబ్బారావు, స్థానికులు ధనలక్ష్మి, రమ, పువ్వాడ హరి, రాజు, చేబ్రోలు సాంబ తదితరులు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రిని మర్యాదపూర్వకంగా రజక సంఘ సభ్యులు

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి సావిత్రి శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన సందర్భంగా వారిని తిరుపతి జనసేనపార్టీ నగర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ వెంకటేశ్వర రజకసంఘం సభ్యులు భూనపల్లి మునస్వామి కలసి అభినందించడం జరిగింది. అలాగే మన రజకుల సమస్యలపై మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్స్ కరాటే చంద్ర, మధుబాబు, గంధం బాబు, రాజయ్య, అశోక్, వెంకటముని, యశోద, బొమ్మగుంట దినేష్ ఎన్.డి.ఏ కూటమి నాయకులు మరియు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025




## స్నాతకోత్తర కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులు సిద్ధం కావాలి



**ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సోమ శేఖర విజ్ఞప్తి**

శతఘ్ని న్యూస్: డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్ లో స్నాత కోత్తర స్థాయిలో ఏయే కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలో అనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డి.ఓ.ఏ విభాగం ఆద్వర్యంలో బుధవారం ఒంగోలు లోని శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణంలో "స్టూడెంట్ కెరీర్ గైడెన్స్ ఆన్ పీజీ కోర్సెస్ ఇన్ ఏ.కే.యూ" అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం నందు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్ని సెట్ లకు ఎంట్రన్స్ పరీక్షల నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం 13 కోర్సులు అందుబాటు లో ఉన్నాయని, వాటికి సంబంధించి ప్రవేశాల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి మాట్లాడుతూ ఏ.పి.పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష లను 9-6-3025 నుంచి 13-6-2025 వరకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రవేశాల కోసం 25-06-2025 న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి. ప్రవేశాలతో పాటుగా పిహెచ్.డి అడ్మిషన్లు కూడా నిర్వహిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పిహెచ్.డి ప్రవేశం కోసం పీజీ పూర్తి చేసుకున్న వారిలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే,2వ తేదీ నుంచి మే,5వ తేదీ వరకు చేపట్టే ఏ.పి.ఆర్.సెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఐసెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా ఎం.బి.ఏ విభాగంలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సహాయ ఆచార్యుడు డాక్టర్ జడ.అరుణ్ కుమార్ తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి.అడ్మిషన్ల కోసం పూర్తి వివరాలు కావాల్సిన విద్యార్థులు యూనివర్శిటీ పని వేళల్లో డి.ఓ.ఏ కార్యాలయం నందు స్వయంగా సంప్రదించ వచ్చు. దూర ప్రాంత విద్యార్థులు సెల్ మెంబర్లు: 6304343448, 8978496178 లలో సంప్రదించాలని ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి సోమ శేఖర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ (సోషల్ వర్క్ విభాగం), డాక్టర్ ఈత ముక్కల(కెమిస్ట్రీ డిపార్టుమెంటు), కోలా సాయి బాబు(కంప్యూటర్స్ డిపార్టుమెంటు), శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.యోగయ్య చౌదరిలతో బాటు ఏ.కే.యూ.డి.ఓ.ఏ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం: పివిఎస్ఎన్ రాజు



శతఘ్ని న్యూస్: పిఠాపురం, ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో చోడవరం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు కోరారు. బుధవారం సాయంత్రం కొత్తకోట పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. నాలుగు మండలములలో సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం సభను జయప్రదం చేసేందుకు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పిఠాపురం తరలివెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, బలిజ మహారాజ, గూనూరు మూలు నాయుడు, డి.ఎస్ నాయుడు, కర్రి రమేష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి అప్పలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన కైకలూరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఏలూరు, మార్చి 14 జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడుని కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ 14 న జరిగే ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు, జనసమీకరణ గురించి తొందరలో కైకలూరు నియోజకవర్గ స్థాయిలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెల్లంకొండ వెంకన్న బాబు, సిరిపురపు రాజబాబు, ముమ్మరెడ్డి నాగమల్లేశ్వరరావు, మైగాపుల రామాంజనేయులు, చెన్నంశెట్టి నందకిషోర్, లీగల్ ప్రతినిధి తణుకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి నోరు అదుపులోపెట్టుకో.. లేదంటే ఈసారి ఒక్క సీటు కూడా రాదు: యర్రగోపుల జయదీప్



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పై బుధవారం అకారణంగా జగన్ రెడ్డి పేలిన తప్పుడు కూతలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నాయకులు యర్రగోపుల జయదీప్ తెలిపారు. పేపరులో స్క్రిప్ట్ చూడకుండా చదవలేని ఈ జగన్ రెడ్డి ఒక నీటీ సంఘం చైర్మన్ కి తక్కువ... పంచాయతీ వార్డు మెంబరుకి ఎక్కువ అని విమర్శించారు. ఎన్డీఏ కూటమి దెబ్బకు కుదేలై 11 సీట్లకు పరిమితమైన జగన్ రెడ్డి బతుకు చించిన విస్తరిలా తయారైన నేపథ్యంలో తన అక్కసును నిరంతరం పేదవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ పై వెళ్లగక్కుతున్న విషయం రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి నోటీని అదుపులో పెట్టుకోకపోతే వచ్చే ఎన్నికలలో ఒక్క సీటు లేకుండా ఇంటికే పరిమితం చేస్తారని వెల్లడించారు. నీలాగా కమీషన్లకి కక్కుర్తిపడి పవన్ కళ్యాణ్ ఏరోజూ కార్పోరేట్ రాజకీయాలు చేయడం లేదని, నీ పార్టీ తరపున గెలిచిన కార్పోరేటర్లు,ఎమ్మెల్సీలు,ఎంపీలు నీ సైకోనైజాన్ని చూసి భరించలేక జనసేన పార్టీకి ఆకర్షితులై పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పదవి,జీతం పోతుందని అసెంబ్లీకి పరుగుపెట్టిన ఈ జగన్ రెడ్డి ఇక మాజీ ముఖ్యమంత్రిగానే జీవితకాలం మిగిలిపోతాడని దుయ్యబట్టారు.

## మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

శతఘ్ని న్యూస్: సాలూరు, ప్రజలు దాహం తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం సాలూరు పట్టణం బోసుబొమ్మ జంక్షన్ వద్ద మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ మరియు శ్రీ గౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పట్టణ మరియు గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు, రామకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి వారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రాలు ఈ వేసవిలో ఎంతో అవసరమని చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు, పట్టణ ప్రజలు వస్తుంటారని, అందులో ముసలి వాళ్లు, కాలేజీ, స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి వారి కోసం దాహం తీర్చడం కోసం ఇలా ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామాన్ని కొనియాడారు. మీకై..మేము వెల్ఫేర్ అధ్యక్షులు దిలీప్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ఇలాంటి కార్యాక్రమాలు మా తోటి మిత్రులు, దాతల సహాయ, సహకారాలతో ప్రతి సంవత్సరం సాలూరు పట్టణం బోసు బోమ్మ జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ, చలివేంద్ర కేంద్రాలను నిర్వహిస్తున్నాము. అలాగే ఈ చలివేంద్రం 100 రోజులు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సభ్యులు గౌడ్ ఈశ్వరరావు, మరిపి రవి, వసంత కుమార్, జె.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 06 మార్చి 2025





